# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 20। జూన్ । 2023 । పేజీలు : 6


## లింగారెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రి



**ఆత్మకూరు (ఎం), జూన్ 19 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన యాస లింగారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ (ఎలక్ట్రికల్) చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. లింగారెడ్డి రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత నమ్మదగిన సన్నిహిత అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. గ్రామానికి చెందిన చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందడం పట్ల గ్రామ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, అఖిలపక్ష నేతలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి : మంత్రి



**సూర్యాపేట జూన్ 19 మనం ప్రతినిధిః**

70 ఏళ్ల పరియిపాలనలో ధ్వంసమైన పర్యావర ణానికి తెలంగాణ హరితహారం గొప్పవరమని, భవిష్యత్ తరాలకు మంచి వాతరణనాన్ని ఇచ్చేందుకు, రాష్ట్రంలో 30 శాతం అడవిని పెంపోందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ విడుత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 2014కు ముందు అటవిశాఖ కే పరిమితమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని, పట్టించుకునే నాథుడే లేడని, కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఉద్యమం నడిపించిన తీరుగానే హరిత ఉద్యమం నిర్వహించి, తాను నమ్మిన ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి మదిలో ఎక్కేలా చేయటంలో కేసిఆర్ పాత్ర కీలకమన్నారు. దశాబ్ధాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉందంటే ఇదంతా ముక్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ హరితహరం కార్యక్రమం వల్లనే సాధ్యమైందన్నారు. ప్రజల బ్రతుకుచిత్రాన్ని మార్చడమేకాదు, ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించడం, యావత్ దేశానికి సగర్వరంగా చాటిచెప్పిన ధార్శనిక ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ పునర్నిర్మాణమంలో భాగమేనని అన్నారు. అతితక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రివల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అని, తొమ్మిదేళ్లలో జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటగా, రాష్ట్ర వ్యాప్తంగా నాటిన 273.33 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. 9 విడుతలో ఒక్కరోజే 2లక్షల మొక్కలు నాటుతుండగా, వర్షాలుపడిన అనంతరం హరితహారం కార్యక్రమమని వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం ఈటూర్ గ్రామంలో స్థానిక శాసన సభ్యులు గాదరికిషోర్‌కూమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, తదితరులు పాల్గోన్నారు. పోలీస్ కార్యాలయంలో :సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం 2లో...

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**భువనగిరి, జూన్ 19 (మనం న్యూస్):**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ఆయన 30 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. వీటిలో రెవిన్యూ శాఖ 26, ఎక్సైజ్ శాఖ, పశుసంవర్ధక శాఖ, అటవీ శాఖ, వైద్య శాఖ ఒకొక్కటి చొప్పున ఉన్నాయి.

## జాతీయ ఐఐటి ర్యాంకులను పొందిన నారాయణ విద్యార్థులు




**సూర్యాపేట టౌన్ జూన్ 19 మనం న్యూస్ః** ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థులు పదకొండు మంది ర్యాంకులను సాధించారని జిల్లా కేంద్రంలోని నారాయణ రీజనల్ ఇంచార్జ్ జి రమేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం ర్యాంకులను పొందిన విద్యార్థులను కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఆదివారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో నారాయణ విద్యాసంస్థలు రావిరాల జోన్‌లో విద్యను అభ్యసించిన సూర్యాపేటకు చెందిన బాలాజీ రెడ్డికి ఆల్ ఇండియా 09వ ర్యాంకు, మరో పదకొండు మందికి జాతీయ ర్యాంకులను వివిధ కేటగిరిల లో సాధించారని పేర్కోన్నారు. ఓపెన్ కేటగిరిలో వినిల్ కృష్ణ 687, పిడబ్ల్యూడి కేటగిరిలో ప్రేమ్ సంతోష్ 12వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో సాయినాథ్ 101 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో లక్ష్మీప్రసన్న 256, ఓబిసి కేటగిరిలో చెన్నకేశవ గౌడ్ 396ను సాధించారన్నారు. జాతీయ స్థాయిలోఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సూర్యాపేటకు చెందిన వారందరికి నారాయణ విద్యా సంస్థల కోర్‌డీన్ కీసర వెంకటరెడ్డి అధ్యాపక బృంధానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం చంద్రమోహన్‌రెడ్డి, ఎఓ కృష్ణంరాజు, సిబ్బంది కేశవులు, శంకర్, నిఖిల్ తదితరులు పాల్గోన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవం



**భువనగిరి, జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు కలెక్టరేటు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పూల మొక్కలు పెంచే షేడ్ నెట్ ను, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి భూక్య నాయక్, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా సహకార అధికారి పరిమళ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సాహితి, ఇ.డి., ఎస్.సి. కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారి, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతంలో నేడు పచ్చదనం

## చెట్లు ఉంటేనే చల్లదనం, ఆరోగ్యం : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ  జూన్ 19( మనం ప్రతి నిధి):** దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చదనం పర్చుకొందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో పట్టణ ప్రకృతి వనంలో మున్సిపల్ చైర్మన్ ఎం. సైది రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పురపాలక సంఘం, అటవీ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండలో ఎండ వేడి, కొండలు మాత్రమే ఉంటాయి. చెట్లు లేవు అని గతంలో అన్నారు. 2014 తర్వాత కేసీఆర్ ఆదేశాలతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా హరితహారం నిర్వహించి పచ్చదనం పెంచామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ వారు చెట్లు పెట్టడమే కాదు అది బ్రతికి ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత వారిదేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించడం వలన ఎక్కడ చూసినా పచ్చదనం వెల్లి విరిసిందన్నారు. 10% గ్రీన్ బడ్జెట్ పెట్టి చట్టం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు. రాంనగర్ పార్కు, రాజీవ్ పార్కు, చర్లపల్లిలో 13.5 ఎకరాల భూమిలో కేసీఆర్ అర్బన్ పార్కును త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. చెట్లు ఉంటే చల్లదనం, ఆరోగ్యం, ధైర్యాన్నిస్తుందని చెట్ల గొప్పదనాన్ని వివరించారు. ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు, పూల మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడాలని ఆయన కోరారు. 1200 కోట్లతో నల్లగొండలో వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు. స్థానిక సంస్థల అదనప కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ, ఇప్పటికే 7.2 లక్షల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. పట్టణంలో మొత్తం 34 పట్టణ ప్రకృతి వనాలు, రెండు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.  మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ పట్టణంలో మొత్తం మూడు లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఎస్పిటి వద్ద 50 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణం అభివృద్ధి లో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం, అటవీ శాఖ తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా.కె.వి. రమణాచారి, అటవీ శాఖ అధికారి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు భవాని గణేష్, అభిమన్య శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, మున్సిపాలిటీ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ సెస్ ఆదాయం ద్వారా మొక్కల పెంపకం

## –ఎమ్మెల్యే నోముల భగత్



**నాగార్జునసాగర్, జూన్ 19 (మనం న్యూస్) :** గ్రీన్ సెస్ ద్వారా వచ్చిన ఆదాయంతో మొక్కల పెంపకానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కి సాధ్యమని నోముల భగత్ అన్నారు.పర్యావరణ సమతుల్యం కాపాడటమే హరితోత్సవ ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని సమ్మక్క సారక్క దేవాలయ ప్రాంగణం సమీపంలో హరితోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ రావి మొక్కను నాటి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ గతంలో అశోకుడు చెట్లను నాటించి పర్యావరణాన్ని కాపాడి పర్యావరణ సమతుల్యానికి నాంది పలికాడని, అశోకుడిని ఆదర్శంగా తీసుకొని నేడు రాష్ట్ర ప్రభుత్వం హరితహార కార్యక్రమం నిర్వహించి ప్రతి ఊరిలో మొక్కలను నాటుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సెస్ ద్వారా వచ్చే ఆదాయంతో ఈ హరిత హార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. మొత్తం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వివిధ అటవీ బ్లాకుల్లో నీటి కుంటలు, చెక్ డ్యాములు,పర్కోలేషన్ ట్యాంకులు, అడివి జంతువుల దాహార్తిని తీర్చడానికి మానవ నిర్మిత నీటి చలవలను ఏర్పాటు చేశామని, ప్రత్యామ్నాయ అడవులలో అడవుల పెంపకం అటవీ భూముల రక్షణ కొరకు చైన్ లింక్ ఫెన్సింగ్, అటవీ సరిహద్దు దిమ్మలు నిర్మించటం జరిగిందని వీటన్నిటినీ గడిచిన గత తొమ్మిదేళ్ళలో ఈ అటవీ పునరుద్ధరణ పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ అటవీ పునరుద్ధరణ పనులు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం మండలాల లో మొత్తం 38731.54 ఎకరాలలో ఈ పునరుద్ధరణ పనులు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని అందుకు ప్రతి ఒక్కరు మొక్కలునాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనుష రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు

# అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం



**భువనగిరి, జూన్ 19 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని 17వ వార్డు శ్రీరామ్ నగర్ కు చెందిన అందే రాములమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయంగా 5,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కిరణ్, పిలక సతీష్, ఆనంద్, రామకృష్ణ, దినేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి : మంత్రి

(మొదటిపేజీ తరువాయి)



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా 9వ విడుత హరిత హారం కార్యక్రమంలో సోమవారం సామూహికంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మొక్కలను నాటి మంచి వాతవరణాన్ని అందించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, రవి, ఎఓ సురేష్, సిఐలు శివశంకర్, రాజ శేఖర్, సోమ్ నారాయణ్‌సింగ్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో హరితహారం :**

జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా 9వ విడుత హరితహారం సందర్భంగా సోమవారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నారాయణగౌడ్, సీఈఓ సురేష్, జడ్పీటిసి సభ్యులు పుల్లారావు, దూపాటి రవి, ఎంపిడిఓ, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా హరితోత్సవం



**హాలియా, జూన్ 19(మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హాలియా పురపాలక సంఘ పరిధిలోని అలీ నగర్ ఎన్ఎస్పి కాల్వకట్ట పక్కన హరితోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి , మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య హాజరై ప్రారంభించారు. 1 వ వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, 3 వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాసులు, 11వ వార్డు కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, చాపల సైదులు, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, పుర ప్రముఖులు, మహిళా సంఘ సభ్యులు, ఆర్.పి లు , మున్సిపల్ సిబ్బంది అందరూ ర్యాలీగా వచ్చి మొక్కలు నాటారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు(ఎం), జూన్ 19 (మనం న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఉపాధి హామీ కూలీలకు పండ్లను పంపిణీ చేశారు.

# మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఓబిసి సెల్ కమిటీల నియామకం



**మునుగోడు జూన్ 19 (మనం న్యూస్ ) :** మునుగోడు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కమిటీలను జిల్లా చైర్మన్, నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రకటించారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశం మేరకు కమిటీలను వేసినట్లు కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ నల్గొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున కైలాస్ నేత మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ఓబీసీ కమిటీలు పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఓబీసీ కమిటీలకు నియామక పత్రాలను అందజేశారు. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చైర్మన్ గా పగిళ్ళ రాజు, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా చోల్లేటి నరసింహ చారి, మర్రిగూడ మండల అధ్యక్షుడిగా భీమనగొని కృష్ణ యాదవ్, చండూరు మున్సిపాలిటీ అధ్యక్షునిగా గండూరి నరసింహ ముదిరాజ్, చండూరు మండల అధ్యక్షునిగా బుర్కల దశరథ గౌడ్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ రామారావు,బండి హనుమంతు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సాగర్ రెడ్డి, నేర్లకంటి రవికుమార్ ,చర్లపల్లి గౌతం, పగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మోత్కూర్, జూన్ 19(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కుటుంబంలో తన నానమ్మ ఇందిరాగాంధీ తన తండ్రి రాజీవ్ గాంధీ ఇద్దరు దేశం కోసం ప్రాణాలర్పించారని వారిది త్యాగాల కుటుంబమని కొనియాడారు భారత్ జోడో యాత్ర తో దేశ ప్రజల మనసు గెలిశారని. మోడీ దేశాన్ని దేశ సంపద ని అమ్మి ఆధాని అంబానీ లకు దోచిపెడుతున్నదని 2024 లో పార్లమెంటు ఎన్నికల్లో మోడీ కి ప్రజలు బుద్ధి చెప్పి రాహుల్ గాంధీ గారిని భారతదేశ ప్రధానమంత్రి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు,ఆఇ మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, మాజీ క్షఖీఇ ముద్దం జయశ్రీ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబటి విజయ్ కుమార్,లింగాల నర్సిరెడ్డి,తీగల నర్సింహారెడ్డి,బుంగపట్ల యకయ్య,క్షిఇ మండల నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్,గూడూరు సత్యనారాయణరెడ్డి, మెంట యాదగిరి,అన్నెపు నర్సింహ,కందుకూరి మురళి,తొట్ల యాదగిరి,కొల శ్రీనివాస్, వంగరి రాములు,బద్దం మహేందర్ రెడ్డి,మెంట నర్సింహ, బంధారపు పవన్,బందెల రవి,మల్లేష్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా సోం రమేష్ జన్మదిన వేడుకలు



**బీబీనగర్, జూన్19, (మనం న్యూస్) :** గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్ కురుమ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాకిటి బస్వా రెడ్డి, ధర్మకర్త బద్దం అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ డబ్బికార్ రాజేశ్వర్, వెంకిర్యాల కో ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, నాయకులు వాకిటి యాదిరెడ్డి, ముస్లిం మైనారిటీ మండల కోశాధికారి హుస్సేన్, యూత్ సెక్రటరీ పొట్నగారి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలు



**బీబీనగర్ , జూన్19, (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం బీబీనగర్ గ్రామ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన హరిత వారోత్సవాలలో భువనగిరి రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సు యుగెందర్ గౌడ్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, పంజాల సురేష్ గౌడ్, టంటం రాఘవేందర్, గోరుకంటి సత్యలక్ష్మి గండయ్య, మంగ లత లింగేష్ ,కోఅప్షన్ సభ్యులు మంగ ఆశోక్ , అంజనేయులు శర్మ ,గోరుకంటి నరేశ్, గ్రామపంచాయితీ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**మోత్కూరు, జూన్ 19(మనం న్యూస్) :** ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యుల సౌజన్యంతో సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కారు పోతుల వెంకన్న గౌడ్, అలయకమిటి ,అభివృద్ధి కమిటీ మెంబర్స్ మరి ఆనందం, ఉయ్యాల అంజయ్య, కోల శ్రీనివాస్, తొట్ల యాదగిరి, మడిపల్లి రంగయ్య, నిమ్మల శ్రీనివాస్, బందారపు పవన్,తదితరులు పాల్గొన్నారు

# పెద్ద దేవులపల్లిలో తెలంగాణకు హరితహారం



**త్రిపురారం, జూన్ 19 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున పెద్ద దేవులపల్లి గ్రామంలో తెలంగాణకు హరితహారం ప్రోగ్రాం లో౽ పాల్గొన్న ఆఖఖి పార్టీ మండల అధ్యక్షులు బహునుతుల నరేందర్,క్షఖీఇ. అంబటి రాము, పంచాయతీ కార్యదర్శి ః రామయ్య,ఫీల్ అసిస్టెంట్ అంబటి లలిత మరియు గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు,ఖఉఎఖి కూలీలు మరియు గ్రామ ప్రజలకు పాల్గొనడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చింతలపాలెం, జూన్ 19 (మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో సోమవారం హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎల్లప్పుడూ కేసీఆర్, సైదన్న కారు గుర్తుకే ఓటు వేస్తామని కంఠాపదంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదారులకు 70 వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది. నియోజకవర్గం లోని పేద కుటుంబాలను ఆదుకోవడంలో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారికి దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ నాయకులు షేక్ మై బిల్లీ, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవిందరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో వెల్లివిరిసిన పచ్చదనం



**పెద్దఅడిశర్లపల్లి, జూన్19(మనం న్యూస్) :** పీఏపల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా తొమ్మిదో విడత హరితహారం లోభాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో చెట్లను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతమ్మ శ్రీరాములు,మరియు టెక్నికల్ అసిస్టెంట్ గిరి, పంచాయతీ కార్యదర్శి యాలాద్రి,గ్రామ వివో సైదమ్మ,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామపంచాయతీ మహిళలు,వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట టౌన్ జూన్ 19 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యలయంలో ఆ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను డిసిసి అధ్యక్షుడు చె విటి వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశ వ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్రను పాదయాత్ర చేసిన వ్యక్తి రాహుల్ గాంధీఅని, దేశ ప్రజలను ఏకం చేసి, వారి సమస్యలను వినడమే లక్ష్యంగా పెట్టుకుని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. దేశంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

తిరుమలగిరిలో మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులు, భారీ కేకు ను కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..... 9 ఏండ్ల ప్రధాని మోడీ పాలనలో కులమతాల పేరుతో ప్రజల మధ్య అంతరాలను సృష్టించి ప్రజాసామ్యాన్ని ధ్వంసం చేశారని అన్నారు. కార్పోరేట్ చేతుల్లో కీలుబొమ్మగా మారాడని, డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను అధికంగా పెంచి సాధరణ ప్రజల నడ్డి విరిచాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎన్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నాయకులు హఫీజ్, అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి జమ్మిలాల్, ప్రసాద్, కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, మల్లయ్య, రాములు నాయక్, విశ్వేశ్వర్, రామదన్, భాలకృష్ణ, శ్రీను, వంశీ, ఉపేందర్, నర్సింహ, సుధాకర్, వెంకన్న, మధు, నాగాచారి, రవి, వెంకన్న, మహేష్ పాల్గోన్నారు.

# ఆకుపచ్చని తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆరే

హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ

**మునుగోడు, జూన్ 19 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్ దేనని మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని పంచాయితీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడాతూ అన్ని శాఖ అధికారులు హరితహారంలో భాగంగా మొక్కలను నాటి సమిష్టిగా పచ్చదనం పెంచేందుకు కృషి చేశారన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలను నాటి సంరక్షించడంలో తొమ్మిదేళ్లలో అనూహ్యంగా పచ్చదనం పెరిగిందన్నారు. హరితాళంలో మొక్కలు పెంచడంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి హరితోత్సవం విజయవంతం చేసినందుకు ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ రఘుపతి, ఎంపీడీవో ఆర్ భాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణ, ఎంపీఓ సుమలత రెడ్డి,గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఏపిఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి



మురళీమోహన్, ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు, ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను,వార్డు సభ్యులు ఎడవెల్లి సురేష్, యట రామస్వామి, ఫీల్ అసిస్టెంట్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో మొక్కలు పెంచాలి: సర్పంచి రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్

## .......దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కుర్మేడ్ గ్రామంలో హరితహారం

**చింతపల్లి జూన్ 19(మనం న్యూస్):**
సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి వాటినీ పెంచాల్సిన అవసరం ఉందని సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్ అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో సోమవారం తొమ్మిదవ విడత హరితహారంలోభాగంగా మొక్కలు నాటారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ..... సీఎం కేసీఆర్ ప్రతి గ్రామం ఆహ్లాదకరంగా ఉండేందుకు పల్లె ప్రకృతి, నర్సరీలు ఏర్పాటు చేసి ఆరోగ్యకరంగా ఉండేందకు కృషి ఆమోఘమన్నారు. కుర్మేడ్ గ్రామ సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్‌లకు ప్రభుత్వం పల్లె ప్రకృతివనంను సంరక్షించేందుకు వారి కృషిఫలితంగా రెండు సార్లు జాతీయ ఉత్తమ సర్పంచిగా అవార్డు అందజేశారు. మనిషికీ 10 మొక్కలు నాటి పెంచేందుకు తగిన చర్యలు



తీసుకోవాలని సర్పంచి సూచించారు. అనంతరం వివిధ రకాల మొక్కలను గ్రామస్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వంశీ, వార్డు సభ్యులు, కో- ఆప్షన్ సభ్యులు గ్రామస్థాయి ఉద్యోగులు, ఉపాధీహామీ కూలీలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన వూరె లక్ష్మణ్ బ్రదర్స్



**చింతపల్లి జూన్ 19(మనం న్యూస్):**
రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూరె లక్ష్మణ్, శ్రీనివాస్ పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో సోమవారం కలిశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ. ...కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికల్లో ప్రజలు భూస్థాపితం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమన్ని విస్మరించి కేవలంరాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తూ....ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**చింతపల్లి జూన్ 19(మనం న్యూస్):** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు సాగర్-హైదరాబాద్ రహదారి సమీపంలో కాంగ్రెస్ పార్టీశ్రేణులు కేక్ కోసి మిఠాయి పంచారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల జగదీష్, శ్రీకాంత్, గొడుకొండ్ల గ్రామశాఖకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్ బేగ్,బీసీ మండలాధ్యక్షుడు ముడిగ మల్లేష్ యాదవ్, పాలకూర్ల కృష్ణ, మొగుతాల మహేష్, రషీద్, రాజేష్, అక్కి శ్రీను, యువజన నాయకులు రహీం, వంశీ, శ్రీకాంత్, శేఖర్, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

## రేషన్ షాపులలో 12 రకాల నిత్యవసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలి




**సూర్యాపేట టౌన్ జూన్ 19 మనం న్యూస్:** ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డిటి ప్రియాంకకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ..... అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిత్యవరస సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని, 2014 ముందు రూ. 450 ఉండే వంటగ్యాస్‌ధర నేడు రూ. 1250కి చేరిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇప్పటికైన రేషన్ షాపుల ద్వారా సబ్సిడీతో రూ. 500లతో వంటగ్యాస్ అందించాలని అంతేకాకుండా అర్హులైన వారందరికి 12 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని, రేషన్ కార్డులలో నూతన పేర్ల నమోదుకు ఆన్‌లైన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర అఖిల్, సింహాద్రి, నితిన్, మహిళానాయకురాళ్లు, చంద్ర కళ, జయమ్మ, మౌనిక, సునీత, సౌందర్య, పాల్గోన్నారు.

# హరితహారం దేశానికే ఆదర్శం

**పెద్దఅడిశర్లపల్లి, జూన్19(మనం న్యూస్):** నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం ఘనపురం గ్రామంలో తెలంగాణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనపురం గ్రామ పంచాయతీ లో హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమములో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. భూభాగంలో 33% పచ్చదన ఉంటేనే వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. పెరుగుతున్న జనాభా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులు తరిగిపోతున్నాయి. దీనివల్ల వాతావరణం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి వర్షపాతం తగ్గుతుంది వాతావరణ సమతుల్యం దెబ్బతింటుంది మానవ జీవితం దెబ్బతింటుంది మానవ జీవితం అల్లకల్లోలం అవుతుంది. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు ప్రారంభించింది భూభాగంలో 31%పచ్చ దనం ఉండాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి తెలంగాణ



హరితహారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఘనపురం సర్పంచ్ తోటకూరి పరమేష్ అధ్యక్షతన మొక్కలను నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,వైస్ ఎంపీపీ,అర్వపల్లి సరిత నరసింహ, పి.ఎ.సిఎస్ చైర్మన్ ఎల్లగిరివల్లపు రెడ్డి, ఎంపీడీవో మోహనరెడ్డి,ఏపీఓ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ రవితేజ, దేవరకొండ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ ఎర్ర యాదగిరి,పంచాయతీ కార్యదర్శి ఎంపీటీసీ సంధ్యా జానయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వృక్ష సంరక్షణ అందరి బాధ్యత: జడ్పీటీసీ సభ్యులు ప్రవీణ వెంకట్ రెడ్డి

**......గొల్లపల్లి, ప్రశాంతిపూరి తండాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ....తొమ్మిదవ విడత హరితహారానికి విశేష స్పందన**

**చింతపల్లి జూన్ 19(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ వృక్ష సంరక్షణ కోసం కృషి చేసి, మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నల్గొండ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చింతపల్లి మండలంలోగొల్లపల్లి, ప్రశాంతిపూరి తండాల్లో తొమ్మిదవ విడత హరితహారంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి కేతావత్ బంగారి జగన్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ఉప సర్పంచి నక్కనమోని ప్రేమలత పరమేష్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అండేకార్ ఆశోక్, బీఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య, ముద్దం కృష్ణయ్య, పరమేష్, కేతావత్ జగన్ నాయక్, శ్రీను, రాములు లక్ష్మణ్, ఎంపీడీవో రాజు, ప్రత్యేకాధికారి సుగుణ దేవి, విద్యుత్తు ఏఈ మురళీకృష్ణ, ఎంపీవో వెంకన్న, ఏపీవో శౌరిరెడ్డి,కార్యదర్శులు బాలు, స్వాతీ, టీఏలు రాజు పద్మ,



ఏఈవో అపర్ణ పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**హుజూర్‌నగర్, మనంన్యూస్:**

రాహుల్‌గాంధీ 53వ జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,పాలు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ప్రభావం దేశ ప్రజలను మతవిద్వేషాలకు దూరంగా ప్రేమ, ఐక్యమత్యంతో ముందుకు సాగేలా ఆలోచనలో పడవేసిందని, జరగబోయే తెలంగాణ ఎన్నికల్లో, దేశ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని భావిభారత ప్రధానిగా రాహుల్‌గాంధీ నియామకం జరగడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్,



సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, రామ్మూర్తి, సుదర్శన్, మట్టయ్య, రాము, ఉద్దండు, పెద్దబ్బాయ్, సావిత్రి, గోపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటమ్మ, ఠాగూర్, రాములు, కార్తీక్, జయరాజు, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్‌కుమార్, గైనకాలగిస్ట్ డా. సింధు, డా. ధశరథ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిత దినోత్సవం

**మోత్కూరు, జూన్ 19(మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా సోమవారం మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయ పరిధి లో వైజే గార్డెన్ లో హరిత దినోత్స వాన్ని ఘనముగా నిర్వహించారు ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ చారి రాంబాబు రమేష్ లక్ష్మణ్ విక్రం పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో హరితహారం

**– హుజూర్‌నగర్‌ను హరితవనంగా తీర్చిదిద్దాలి**
**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**హుజూర్‌నగర్,జూన్19,మనంన్యూస్:** దేశంలో అత్యధికంగా గ్రీనరీ పెరుగుదల సాధించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని దీనికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా చేపడుతున్న హరితహర కార్యక్రమ ఫలితమే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ కార్యాలయంలో నిర్వహించిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉద్యమంలా రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హరితహార కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛందసంస్థలు విరివిరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి భవిష్యత్త్ తరాలకు పచ్చటి ప్రకృతిని అందించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఇదే స్ఫూర్తితో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అటవి శాఖ అధికారి ఎం. గౌతమ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## 57 మందికి లక్ష నలభైవేలు



**సూర్యాపేట టౌన్ జూన్ 19 మనం న్యూస్:**

నూతనకల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘంలో అక్రమంగా 57 మంది మత్స్యకార్మికుల పేర్లను ఎలాంటి స్కిల్ టెస్టులు లేకుండా జాబితాలోకి అక్రమంగా ఎక్కించారని అందుకు గాను రూ. 1, 40లక్షలను మాజీ చైర్మన్ తలారి భద్రయ్య నుండి మత్స్యశాఖలలో కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ తీసుకున్నాడని సోమవారం జిల్లా కార్యలయం ముందు కొంతమంది మత్స్య కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై టైపిస్ట్ శ్రీరామ్‌ను నిలదీశామని, గ్రామ ప్రజలు కొందరు, చైర్మన్ భద్రయ్య కూడా ఒక్కొక్కరి వద్దనుండి రూ. 3100 మూట చెప్పినట్లు పేర్కొన్నారని, నిజ నర్ధారణ కొరకు పచ్చని ఆకును పట్టుకుని ప్రమాణం చేయమనటంతో అతను నిరాకరించాడని, తమకు న్యాయం జరిగేంతవరకు విడిచిపెట్టేదిలేదని, అవసరమైతే పోలీస్ స్టేషన్‌లో కేసుకూడా పెడతామని, తమలో తమ (ముదిరాజుల)కు మధ్య చిచ్చుపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై శ్రీరామ్‌ను వివరణ కోరటంతో తనపై అకారణంగా నిందనలు వేస్తున్నారని, మాజీ చైర్మన్ ఇచ్చిన పేర్లను జాబితాలోకి ఎక్కించానన్నారు. ఆందోళన చేపట్టినవారిలో బొడ్డు లక్ష్మయ్య, మన్నెం ముత్తయ్య, పిట్టల సైదులు, వనం వెంకన్న, బంటు శ్రీను, బోడ్డు రాజాలు, దుండిగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి

**హుజూర్‌నగర్,జూన్19,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ... రైతురుణ మాజీకి వెంటనే నిధులను విడుదల చేసి రైతులను ఋణ విముక్తులను చేయాలని, ఖరీఫ్ సిజన్‌లో రైతులకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, రైతుసంఘం నాయకులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, పోషనబోయిన హుస్సేన్, రేపాకుల వెంకన్న, సత్యనారాయణరెడ్డి, శ్రీను,



సాయి, వెంకట్, శ్రీనివాస్‌రావు, గుర్వయ్య, చందు, సురేష్‌లు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
–వాడవాడల హరితహారం

**గరిడేపల్లి,జూన్19,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గానుగబండ, పరెడ్డిగూడెం, మర్రికుంట గ్రామాల్లో చేపట్టిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 7శాతం గ్రీన్‌రెషియో పెరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమంలా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బీబీనగర్, జూన్19, (మనం న్యూస్) :** మండలంలోని జైనపల్లి గ్రామ పంచాయతీ నిధులు రూ.2 లక్షలు అక్రమంగా డ్రా చేసిన సర్పంచ్ మొరుగాడి బాలమల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ నక్కీర్తి రమేష్, కార్యదర్శి గిరిదర్ రెడ్డిలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం నిధుల గోల్ మాల్ జరిగిన తీరును వివరిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సునందకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగరి శ్రీనివాస్, నక్కీర్తి హరిబాబు, పొట్ట కర్ణాకర్, జింక్క భానోదయ భాస్కర్, సోమ్ నిర్మల గణేష్, తన్తరపల్లి రాజమణి రమేష్ లు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్  నాటిన మొక్క వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే లింగయ్య

**చిట్యాల, జూన్ 19(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నేడు హరిత దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్  నాటిన మొక్క వద్ద పూజలు చేసి మొక్కలు నాటిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి. హరిత హరం కార్యక్రమం లో సీఎం కేసిఆర్ నాటిన మొక్కల వలన తెలంగాణ రాష్ట్రం పచ్చదనం నిండి పోయింది.పర్యావరణ పరిరక్షణ కోసం సీఎం కేసిఆర్ హరిత హరం కార్యక్రమం ను ముందుకు తీసుకెళ్తున్నారు అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



అన్నారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెక్కన్‌సిమెంట్స్‌లో హరితహారం కార్యక్రమం

**పాలకీడు,జూన్19, మనంన్యూస్‌:**



మండల కేంద్రంలోని డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ కర్మాగారంలో సోమవారం పరిశ్రమ శాఖ జిల్లా ఆదేశాల మేరకు మండల పరిధిలోని రావిపహడ్ గ్రామం రోడ్డులో హరితహార కార్యక్రమం చేపట్టి 250మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వైస్‌చైర్మన్ యన్. శ్రీనివాస్‌రాజు, సీజిఎం. నాగమల్లేశ్వర్‌రావు, మైనస్ జీఎం. కళ్యాణచక్రవర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పిఎస్‌రావు, మస్తాన్, నర్సింహరెడ్డి, ప్రవీణ్‌కుమార్, కేవిఎల్. నర్సింహరావు, తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నకిరేకల్, జూన్ 19,(మనం న్యూస్):** ఏఐసీసీ మాజీ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నకిరేకల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి,స్వీట్లు పంచిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చంద్రశేఖర్, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, యానాల శ్రీనివాస్ రెడ్డి,విద్యాకమిటీ చైర్మన్ తేలు నాగరాజు, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, తాటికొండ పాపయ్య, మహిళా నాయకులు కొండ అంజమ్మ, సురిగి జ్యోతి, నాగబాబు, బుడిగె సుధాకర్, క్రాంతి రాజు, వెంకటేశ్, యూత్ నాయకులు మాచర్ల శ్రీను, ఆవుల వేణు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ల పరిధిలో తెలంగాణ హరితోత్సవం



**నల్గొండ, జూన్19( మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల బాగంగా నేడు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో తెలంగాణ హరితోత్సవ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి గారు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ కె. ఆర్.కె ప్రసాద రావు గారు పాల్గొని మొక్కలు నాటడం జరి గింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్ష ణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెట్లను పెంచడం ద్వారా మానవా ళికి ఎంతో దోహదడుతుందన్నారు. (వృక్షో రక్షతి,రక్షిత) చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ చెట్లను నాటి ప్రాణ వాయువు పెంచి వాతావరణాన్ని కాపాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐలు,ఆర్ ఐలు,యస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్, జూన్ 19,(మనం న్యూస్):**సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్ కు చేరుకున్న క్రమంలో భట్టీ విక్రమార్క తో కలిసి పాదయాత్ర లో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న ,మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి,దేవులపల్లి వెంకన్న , చింతల శ్రీనివాస్ యాదవ్ , యం.డి సర్వర్ మియా , దేవిక , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , దీకొండ ధనమ్మ , యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్ గౌడ్ , నర్సింగ్ మహేష్ ,వంటెపాక సతీష్ , వంటెపాక్ నక్షత్ , గోగికార్ పరమేష్ , చెరుపల్లి సైదులు , పశుపతి , కొలను మల్లయ్య , నల్గొండ మహేష్ , నల్గొండ సాయి , జావాజి ప్రమోద్ కుమార్ , పట్టేటి వెంకటేష్ , నాగరాజు , మధు , ప్రభు కుమార్ , జావీద్ , హరి , నవీన్ ,రాంచంద్రయ్య , వరికుప్పల ముత్తయ్య , శేఖర్ , శ్రవణ్ , కందికంటి భాస్కర్ , విక్రమ్ ,మాచర్ల నరేష్ ,యూత్ నాయకులు , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు




**భువనగిరి, జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఈ నెల 21వ తేదీన దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు సామూహికంగా నిర్వహించాలని, అంతేకాకుండా దేవాలయాలను పువ్వులతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించడంతో పాటు దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని తెలపడం జరిగింది. దేవాలయాలలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పచ్చలకట్ట చండీ సోమేశ్వర ఆలయం చైర్మన్ కాలేరు లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ఆలయంలో ఉదయం పూజలు ప్రారంభమవుతాయని తెల్లవారుజామున గణపతి హోమం, రుద్రాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల ఉపన్యాసాలు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు దేవాదాయ శాఖ మంత్రులు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహక అధికారులు తెలిపారు. పురాతనమైన ఎంతో విశిష్టత కలిగిన పచ్చలకట్ట చండీ సోమేశ్వర ఆలయంలో నిర్వహించబడు పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని అర్చకులు కోరారు.

# ఆకుపచ్చ తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యం

## రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్



**చండూరు జూన్ 19 ( మనం న్యూస్) :** ఆకుపచ్చ తెలంగాణ ను ఆవిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ కు హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమం చండూరు మండలం పుల్లెంల మరియు బంగారుగడ్డ గ్రామాల్లో ₹కల్లు గీత కార్మిక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్₹ పాల్గొని ఖర్జూర మరియు ఈత చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు చేయూతనిచ్చేందుకు గ్రామాల్లో విరివిగా ఖర్జూరే మరియు ఈత చెట్లను పెంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ధీర్ఘకాలికంకా కల్లు గీత వృత్తిదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. పోషక విలువలు, ఔషధ విలువలు పుష్కలంగా ఉన్న నీరా తయారీకి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గారు గీత కార్మికుల అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో రూ 12 కోట్లతో నీరా కేఫ్ నెలకొల్పిందని, దానికి అద్భుతమైన స్పందన వస్తున్నదని రవి కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ సంతోష్, ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎస్ఐ గురువయ్య, ఎస్ఐ అఖిల్, పుల్లెంల సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి, బంగారుగడ్డ సర్పంచ్ పల్లె వెంకటేశం గౌడ్, బిఆర్ఎస్ మండలనాయకులు బొడ్డు సతీష్ గౌడ్, చెర్కు లింగం గౌడ్, బొబ్బల శ్రీనివాసరెడ్డి, కల్లుగీత పనివారల సంఘం నాయకుడు పల్లె శంకర్ గౌడ్, పాలకూర రాములు, గండు కేశవులుగౌడ్, బోయపెల్లి శంకరయ్య గౌడ్, నకరికంటి రాములు, ఇరిగి హరికాంత్,పోల్లే లోకేష్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు ్గొన్నారు.

## తెలంగాణ హరితోత్సవ దినోత్సవం





**మిర్యాలగూడ జూన్ 19 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని శ్రీనివాస్ నగర్,వెంకటాద్రిపాలెం, తక్కెళ్ళపహాడ్ గ్రామాల్లో మరియు ఈదులగూడ చౌరస్తా ఎస్సార్ పెట్రోల్ బంక్ పక్కన గల స్నేహ వెంచర్లో జరిగిన మెగా హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం బాదలపురం క్రాస్ రోడ్డు లో గల వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు అటవీ శాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహార ఎగ్జిబిషన్ను సందర్శించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని రాష్ట్రములో పచ్చదనాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి,వచ్చిన ఫలితాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,యం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి,జెడ్పిటిసి అంగోతు లలిత హతిరాం,వైస్ యం.పి.పి అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్,ఆర్ డి ఓ చెన్నయ్య,మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, ఎంపిడివో గార్లపాటి జ్యోతి లక్ష్మి,ఆయా గ్రామాల సర్పంచులు,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు, అటవీశాఖ అధికారులు,ఎన్ సి సి క్యాడెట్లు,ఎంపిటిసిలు ,గ్రామ శాఖ అధ్యక్షులు,గీత కార్మికులు పాల్గొన్నారు...

## మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి : డాక్టర్ లక్ష్మీప్రసన్న



**అనంతగిరి, జూన్ 19 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం జూన్19వ తారీఖు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం లో ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటడం జరిగినది. మానవాళికి మేలు చేసే మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అందుకే పెద్దలు వృక్షో రక్షతి రక్షితః అన్నారు అని తెలిపారు. వీరి వెంట రత్న మేరీ , కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల రాధా మహేశ్వరి, గీత , పద్మావతి , రమాదేవి, జ్యోతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు